| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | Train of SPE & ACB CASES HYDERABAD CC.No:96/ 2021<br>FIR No.1/ 2010, CID PS Hyderabad | 109 IPC, 12(b) & 13(c) of PC Act,1988<br>Allegation of Misappropriation, Criminal Breach of Trust, Cheating and Falsification of Accounts | | | |
| 7 | **10-CHEVELLA** | **KASANI GYANESHWAR** | 1.CC No.19 of 2023, Hon'ble I Addl.Chief Judge Cum Spl.Judge for SPE & ACB Cases Court at Hyderabad<br>FIR No:43 of 1997, P.S. CID TS HYDERABAD | U/s. 447, 420 r/w 120-B of I.P.C.<br>It is alleged that being a public representative connived with A-3 to A-5 who are the public servants committed irregularities and malpractices in the construction and allotment of houses to economically weaker section person | **-NA-** | **-NA-** | **-NA-** |
| 8 | **11-MAHABUBABAD (ST)** | **MALOTH KAVITHA** | 1.CC.No:23/ 2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL<br>FIR No.121 of 2014 Police Station Gudur<br>2.Chargesheet Not Yet Filed<br>FIR No:53 of 2024 PS PS Dummugudem | U/s.171(e)(f)188 R/w. 34 IPC Sec.127(a) RP Act<br>Distributing Money to the Voters<br>U/s.188, 171(C) of IPC<br>Meeting without prior permission | Spl. Sessions Court of trial of criminal cases relating to MP's/MLA's **24.7.2021** | Section 171-E read with Section 171-B and Sections 188 of I.P.C. Case No:22 of 2021 Spl.Sessions Court of trial of criminal cases relating to MP's/MLA's imposed punishment of 6-months rigorous imprisonment and Rs. 10,000/- fine | The Hon'ble High Court of Telangana acquitted in Crl. Appeal No: 292 of 2021 dated 09.09.2021 and ended in acquittal |
| 9 | **12-NAGARKURNOOL (SC)** | **PRAVEEN KUMAR REPALLE SIVA** | 1.-Not Applicable-FIR No.90/2023, Bejjur PS, Kumarambheem, Asifabad District<br>2.-Not Applicable-FIR No:221/2023, Kagaznagar Town Police Station, Kumaram bheem Asifa bad District<br>3.-Not Applicable-FIR No:234/2023, Kagaznagar Town Police Station, Kumaram bheem Asifa bad District<br>4. –Not Applicable- FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District<br>5.-Not Applicable-FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District | U/S.188 of IPC<br>It is alleged that, conducted public meeting at Munjampally Village and violated model code of conduct.<br>Sec.188 of IPC r/w 7 RIA<br>It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct.<br>Sec.395,307,427 171-F, r/w 34 of IPC<br>It is alleged that stopped the vehicle of the complainant and damaged the vehicle, snatched 25,000/- and attempted to kill.<br>Sec.143,341,188,r/w 149 IPC<br>It is alleged that being a member of an unlawful assembly conducted rally with BSP party flags beyond the permitted route<br>153-A,295-A, 298 R/W 34<br>It is alleged that promoting enmity between different groups on ground of religion, race place of birth residence, language etc and doing acts prejudicial to maintenance of harmony | **-NA-** | **-NA-** | **-NA-** |
| 10 | **17-KHAMMAM** | **NAGESWARA RAO NAMA** | 1.Crime No:67/2010 of PS Dharmabad, Nanded Dist.Maharashtra State on the file of JMFC of Dharmabad CrimeNo:67/ 2010 of PS Dharmabad, Nanded | U/Secs. 353,324,332, 336,337,323, 504,506,109 r/w 34 IPC<br>Alleged to have obstructed the duties of Public Servant | **-NA-** | **-NA-** | **-NA-** |



# దేశంలో నీగ్రోలు ఉన్నారు!

- ప్రోటో ఆస్ట్రేలియన్, మంగోలియన్ తరగతి ప్రజలు కూడా..
- కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ వివాదాస్పద వ్యాఖ్యలు
- విశాల దేశంలో అందరూ ఒకేలా ఎలా ఉంటారని ఎదురు ప్రశ్న
- పిట్రోడా జాతి వివక్ష వ్యాఖ్యల్లో తప్పేమీ లేదన్నట్టు సమర్థన
- అధిర్‌పై బీజేపీ మండిపాటు.. కాంగ్రెస్ నేతలంతా ఒకటేనని ఫైర్
- ఎన్నికల వేళ సీనియర్ల వ్యవహారశైలితో కాంగ్రెస్‌కు ఇబ్బందులు



*దేశ ప్రజలను మేనిరంగుతో విభజిస్తూ.. ఒకరు జాతివివక్ష వ్యాఖ్యలు చేస్తారు. దేశంలో నీగ్రోలు ఉన్నారంటూ మరొకరు చిలకపలుకులు పలుకుతారు.. 139 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వైఖరి ఇది.*

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): 'దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్లుగా ఉంటారం'టూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను మరిచిపోకముందే.. మరో కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి ఇవే తరహా జాతి వివక్ష వ్యాఖ్యలు చేశారు. దేశంలో నీగ్రోలు ఉన్నారంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతటితో ఆగకుండా పిట్రోడా చేసిన జాతి వివక్ష వ్యాఖ్యల్లో తప్పేమీ లేదన్నట్టు మాట్లాడారు. దీంతో కాంగ్రెస్ నాయకుల వైఖరిని సోషల్‌మీడియాలో పలువురు తప్పుబడుతున్నారు. కాగా లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేతల వ్యవహారశైలి, వివాదాస్పద వ్యాఖ్యలు ఆ పార్టీకి కొత్త ఇబ్బందులు తీసుకొస్తున్నాయి.

### అధిర్ రంజన్ ఏమన్నారంటే?

పిట్రోడా జాతి వివక్ష వ్యాఖ్యలపై స్పందించాల్సిందిగా జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ అధిర్ రంజన్‌ను కోరింది. దీనిపై ఆయన స్పందిస్తూ.. 'వ్యక్తిగత అభిప్రాయాల గురించి నేను మాట్లాడట్లేదు. అయితే, మన దేశంలో నెగ్రిటో క్లాస్ (నీగ్రోలు-ఆగ్నేయాసియాలోని నల్ల జాతీయుల తెగ), ప్రోటో ఆస్ట్రేలియన్, మంగోలియన్ తరగతి ప్రజలు ఉన్నారు. విశాలమైన భూభాగం కలిగిన మన దేశంలో స్థానికంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. దీంతో దేశ ప్రజలందరూ ఒకే విధంగా ఎలా ఉంటారు? ఉండరు కదా. కొందరు నల్లగా, మరి కొందరు తెల్లగా ఉంటారు' అని పేర్కొంటూ పరోక్షంగా పిట్రోడా వ్యాఖ్యలను సమర్థించారు. అధిర్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. పిట్రోడా మాత్రమే కాదు.. యావత్తూ కాంగ్రెస్ నేతలందరూ జాతివివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ పార్టీ జాతీయ ప్రతినిధి షేహ్‌జాద్ పూనావాలా దుయ్యబట్టారు. కాగా.. దేశంలో 'వారసత్వ పన్ను' ఉండాలంటూ ఇటీవల దుమారంరేపిన కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా.. భారత్‌ను వైవిధ్య దేశంగా అభివర్ణించే క్రమంలో దక్షిణాది ప్రజలను ఆఫ్రికన్లతో పోల్చారు. ఈ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆయన కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజెంటేషన్!

హైదరాబాద్, మే9 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఏర్పాటైన న్యాయవిచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ రాష్ట్ర సాగునీటిపారుదలశాఖ ఈఎన్సీ అనిల్ కుమార్, ఈఎన్సీ (ఓఅండ్ఎం) నాగేందర్‌రావుతో గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. న్యాయ విచారణలో భాగంగా రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన మేడిగడ్డతోపాటు ఇతర బరాజ్‌లు, ప్రాజెక్టు నిర్మాణాలను పరిశీలించారు.బీఆర్కే భవన్‌లో ఇరిగేషన్‌శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ప్రాజెక్టు సాంకేతిక అంశాలపై ఇరిగేషన్ అధికారులు ప్రత్యేకంగా ప్రజెంటేషన్ ఇచ్చినట్టు తెలిసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఇటీవల జారీ చేసిన మధ్యంతర సిఫారసులపై కూడా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారని తెలిసింది. ఆ దిశగా పనులు చేపట్టాలని కూడా ఆదేశించినట్టు సమాచారం.

# కాంగ్రెస్, బీజేపీలపై బీసీ ధిక్కారం

మొదటిపేజీ తరువాయి...

ఎన్నికల్లో బీసీ వర్గాలు ఏకోన్ముఖంగా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవబోతున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో బీసీ వర్గాల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలను గుర్తుచేస్తున్నారు. సకల జనుల సర్వే చేపట్టి దాని ఆధారంగా సమాజంలో అట్టడుగు వర్గాలకు కేసీఆర్ న్యాయం చేశారని వివరిస్తున్నారు. దేశంలో తొలిసారిగా మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు, మద్యంషాపుల కేటాయింపులో గౌడన్నలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడుతున్నారు. బీసీలకు రాజకీయ, అధికార పదవులు కట్టబెట్టే విషయంలో కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారని ఉదహరిస్తున్నారు. తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, ఆర్థిక మంత్రి వంటి కీలకమైన పదవులతోపాటు అనేక పదవులు బీసీలకు ఇచ్చి కేసీఆర్ గౌరవించారని గుర్తుచేస్తున్నారు. బీసీ కులాల ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవం పెంపొందించే అనేక చర్యలను కేసీఆర్ చేపట్టారని వివరిస్తున్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, గురుకులాలు, గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, విదేశీ విద్యానిధి, ఆసరా పింఛన్ల పెంపు తదితర చరిత్రాత్మక పథకాల ద్వారా బీసీ కుటుంబాల బలోపేతానికి కేసీఆర్ చేసినంత కృషి ఇంకెవ్వరూ చేయలేదని సామాజిక అధ్యయనవేత్తలు చెప్తున్నారు. సంక్షేమ పథకాల అమలులోనే కాకుండా, బీసీల దీర్ఘకాలిక డిమాండ్ల సాధన కోసం చిత్తశుద్ధితో కేంద్రాన్ని నిలదీసింది బీఆర్ఎస్ మాత్రమేనన్న కృతజ్ఞతాభావం ఆయా వర్గాల్లో కనిపిస్తున్నది. చట్టసభల్లో రిజర్వేషన్లు, కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు, కులగణన తదితర క్రియాశీల అంశాలపై శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన రికార్డు ఒక్కటి చాలు తాము ఎల్లకాలం కేసీఆర్‌కు కృతజ్ఞతగా నిలవడానికి అని బీసీలు సగర్వంగా ప్రకటిస్తున్నారు.

### మాట తప్పిన పార్టీలపై గుర్రు

తమకు ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్, బీజేపీలు జాతీయస్థాయిలో మాట తప్పాయని బీసీలు గుర్రుగా ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు మాట దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనే బీజేపీ కొల్లగొట్టిందని బీసీలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సంఖ్యను 41.76 లక్షల నుంచి 34.5 లక్షలకు కుదించడమే కాకుండా, 16 లక్షలకుపైగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కొలువులను భర్తీ చేయకుండా బీసీ రిజర్వేషన్లను ఎత్తగొట్టిందే మోదీ సర్కారు అని బీసీలు మండిపడుతున్నారు. ప్రయివేటీకరణ ముసుగులో మోదీ రిజర్వేషన్లను అదానీకరణ చేస్తున్నారని వెనుకబడిన వర్గాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు, 2021లో బీసీల జనగణన చేపడతామని 2018లో కేంద్ర హోంశాఖ మంత్రి హోదాలో రాజ్‌నాథ్‌సింగ్ ఇచ్చిన హామీ ఏమైందో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. ప్రధాని మోదీని బీజేపీ ఉద్దేశపూర్వంగా బీసీగా పరిచయం చేసినా ఆయన ఏనాడూ బీసీల మేలు కోసం ఏ ఒక్క నిర్ణయం తీసుకోలేదని, కనీసం బీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రాజకీయంగా, చారిత్రకంగా తమను అన్ని విధాలుగా అణచివేసిందే కాంగ్రెస్ పార్టీ అని బీసీలు ఉదహరిస్తున్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ దాకా కేంద్రంలో పరిపాలన సాగించిన అన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు తమను వంచించాయని బీసీలు మండిపడుతున్నారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి కూడా టికెట్ల కేటాయింపులో బీసీలకు తీరని అన్యాయం చేశారని ఉదహరిస్తున్నారు. బీసీ కులగణన చేపడతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడే సీట్లు బీసీలకు కేటాయించిందని, అలాంటి పార్టీని ఎలా నమ్మగలనమని ప్రశ్నిస్తున్నారు.



### బీసీలకు ఆరు ఎంపీ టికెట్లు ఇచ్చిన బీఆర్ఎస్

ఎంపీ టికెట్ల కేటాయింపులో బీఆర్ఎస్ పార్టీ బీసీలకు అగ్ర ప్రాధాన్యం ఇచ్చింది. బీసీ సామాజికవర్గానికి ఏకంగా ఆరు టికెట్లు కేటాయించి వారి పట్ల తన అభిమానాన్ని చాటుకున్నది.

| | |
|---|---|
| చేవెళ్ల | కాసాని జ్ఞానేశ్వర్ (ముదిరాజ్) |
| నిజామాబాద్ | బాజిరెడ్డి గోవర్ధన్ (మున్నూరుకాపు) |
| జహీరాబాద్ | గాలి అనిల్‌కుమార్ (మున్నూరుకాపు) |
| సికింద్రాబాద్ | తీగుళ్ల పద్మారావుగౌడ్ (గౌడ్) |
| భువనగిరి | క్యామ మల్లేశ్ (యాదవ) |
| హైదరాబాద్ | గడ్డం శ్రీనివాస్‌యాదవ్ (యాదవ) |

# బీజేపీకి సిట్టింగ్ ఫికర్!

మొదటిపేజీ తరువాయి...

వేస్తున్నారు. గతంలో ఎంపీలుగా పనిచేసిన వారికే కాదు కేంద్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహించిన 11 మందిని కూడా బీజేపీ టికెట్లు ఇవ్వకుండా ఈ ఎన్నికల్లో పక్కనబెట్టింది. జాబితాలో అశ్వినీ కుమార్ చౌబే, జనరల్ వీకే సింగ్, మీనాక్షి లేఖీ, దర్శనా విక్రమ్, సోమ్ ప్రకాశ్, రామేశ్వర్ తేలీ, నారాయణ స్వామి, ప్రతిమా భౌమిక్, రాజ్‌కుమార్ రంజన్‌సింగ్, బిశ్వేశ్వర్, మంజుపారా ఉన్నారు. పనితీరు సరిగా లేకపోవడం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తదితర కారణాలతో వీరిని పక్కకు పెట్టినట్టు తెలుస్తున్నది.

**ఏ రాష్ట్రంలో ఎంతమంది సిట్టింగులకు బీజేపీ షాక్?**

| | |
|---|---|
| ఉత్తరప్రదేశ్ | 15 |
| గుజరాత్ | 14 |
| మధ్యప్రదేశ్ | 14 |
| రాజస్థాన్ | 14 |
| కర్ణాటక | 13 |
| ఛత్తీస్‌గఢ్ | 8 |
| మహారాష్ట్ర | 7 |
| బెంగాల్ | 6 |
| ఢిల్లీ | 6 |
| జార్ఖండ్ | 5 |
| హర్యానా | 5 |
| అస్సాం | 5 |
| ఒడిశా | 4 |
| బీహార్ | 3 |
| హిమాచల్ | 2 |
| పంజాబ్ | 2 |
| త్రిపుర | 2 |
| ఉత్తరాఖండ్ | 2 |
| తెలంగాణ | 1 |
| మణిపూర్ | 1 |
| చండీగఢ్ | 1 |



*రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లిలో మీడియాతో మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు*

# కాసానికి జైకొట్టిన బీసీ సంఘాలు

**బీఆర్ఎస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతునిస్తామని వెల్లడి**

చేవెళ్ల రూరల్, మే 9: బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు బీసీ సంఘాల నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లిలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ.. బీసీలమంతా ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొంటామని వెల్లడించారు. బీఆర్ఎస్ సర్కార్ కుల వృత్తులకు చేయూత అందించిందని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రోత్సాహం లేక కులవృత్తిదారులు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాసానిని గెలిపిస్తే అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండి సుపరిపాలన సాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ బిడ్డను పార్లమెంట్‌కు పంపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందంగౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మున్నూరు కాపు సంఘం నాయకుడు ఆరె కృష్ణ, రాష్ట్ర ప్రజా చైతన్య సమితి కార్యదర్శి వితలయ్య, చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు, కాసాని జ్ఞానేశ్వర్ అల్లుడు వెంకట్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరె వెంకటేశ్, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కేసారం శ్రీనివాస్, కురుమ సంఘం ఆలూర్ గ్రామ అధ్యక్షుడు పరిగి నర్సింహులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | District, Maharashtra State<br>2.CC.No:676 /2014 3rd Addl.Judicial Magistrate of First Class (Criminal Court for Agency Areas), Bhadradri Kothagudem<br>CR No 146/14 of PS Paloncha Town, Bhadradri Kothagudem District, Telangana State | U/Secs 188 IPC and 123 of RP Act<br>Alleged to have held public meeting in violating election code | | | |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of constituency.

**Sd/- Signature of the Officer bearer of the Political Party**
**Name and Designation: SOMA BHARATH KUMAR**
**General Secretary**
**BHARAT RASHTRA SAMITHI**
**Telangana Bhavan, Road No.10,**
**Banjara Hills, Hyderabad-500034.**

## నర్సింగ్ విద్యార్థుల 'ల్యాంప్ లైటింగ్'

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల(2023-24 బ్యాచ్) ల్యాంప్‌లైటింగ్ కార్యక్రమం గురువారం హైదరాబాద్ తార్నాకలోని టీఎస్‌ఆర్టీసీ నర్సింగ్ కళాశాలలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వార్షిక స్పోర్ట్స్‌మీట్‌లో గెలుపొందిన 50మంది విద్యార్థినులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(అడ్మిన్) కృష్ణకాంత్, ఓఎస్డీ సైదిరెడ్డి, తార్నాక దవాఖాన సీఎంవో డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(సివిల్) రామ్మోహన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర తులసి, వైస్‌ప్రిన్సిపాల్ సోని తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వారీగా 'పది' మెమోలు విడుదల

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): పదోతరగతి పరీక్షలకు సంబంధించిన మార్కుల మెమోలను విడుదల చేసినట్టు గురువారం ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. మెమోలను స్కూల్ వారీగా అప్‌లోడ్ చేశామని, డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మెమోలను ప్రింట్ తీసుకోవాలని పేర్కొన్నారు.

## బదిలీ టీచర్లను రిలీవ్ చేయాలి: యూఎస్‌పీసీ

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): నిరుడు అక్టోబర్‌లో బదిలీ అయిన టీచర్లను రిలీవ్ చేయలేదని, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే వారిని రిలీవ్ చేయాలని, మల్టీ జోన్-2లోని జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు కూడా చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. గురువారం మధ్యాహ్నం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యూ పోచయ్య(ఎస్టీఎఫ్ టీఎస్) అధ్యక్షతన రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. టెట్ విషయంలో ఉపాధ్యాయులకు స్పష్టత ఇవ్వడంలో విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యం వహించడాన్ని స్టీరింగ్ సమావేశం తీవ్రంగా ఖండించింది. ఎన్నికల అనంతరం సీఎం, ప్రధాన కార్యదర్శిని కలిసి విద్యాశాఖ కమిషనర్‌పై ఫిర్యాదు చేయాలని నిర్ణయించింది. సమావేశంలో యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కే జంగయ్య, చావ రవి(టీఎస్ యూటీఎఫ్), పీ నాగిరెడ్డి(టీపీటీఎఫ్), టీ లింగారెడ్డి(డీటీఎఫ్), జాడి రాజన్న(ఎస్సీఎస్టీఎఫ్), జాదవ్ వెంకట్రావు(ఎస్సీఎస్టీ టీఏ), ఎస్ హరికిషన్, వీ శ్రీనునాయక్(డీటీఏ), బీ కొండయ్య(ఎంఎస్టీఎఫ్), వై విజయకుమార్(ఎస్సీఎస్టీ యూఎస్), టీ లక్ష్మీరెడ్డి(టీఎస్ యూటీఎఫ్) పాల్గొన్నారు.